781) నాగవరాళి/హుసేని

ప॥ తారుకాణ సేసుకొంటే తానే నేను । ఈ రీతినే నవ్వుగానీ ఇంటికి రమ్మనవే ॥

చ॥ చెక్కులివె చెమరించె చిత్తమెల్లా జిగిరించె । కుక్కినట్టు కోరికలు కొనసాగెను ।
తొక్కినాడు నా పాపము తొలుతే సందడిలోన । యెక్కడ పరాకుసేసీ నింటికి రమ్మనవే ॥

చ॥ దప్పిదేరె పెదవుల తమకము దైవారె । కొప్పువీడి చన్నులపై కుప్పలాయను ।
ముప్పిరిగా గట్టినాడు ముంజేతకంకణము । ఈప్పుడేలనించీ సిగ్గులు ఇంటికి రమ్మనవే ॥

చ॥ ఆయాలంటి నన్నుగూడె అంగమెల్లా బులకించె । చేయిచేయి సోకి యాసచిమ్మిరేగెను ।
చాయలా సన్నలా సేసచల్లె శ్రీవేంకటేశుడు । ఈ యెడ నన్ను మన్నించీ ఇంటికి రమ్మనవే ॥